# Visit of Foreign Secretary to Myanmar (November 20-21, 2022)

November 22, 2022

## విదేశాంగ కార్యదర్శి మయన్మార్ పర్యటన (నవంబర్ 20-21, 2022)

నవంబర్ 22, 2022

1. విదేశాంగ కార్యదర్శి 2022 నవంబర్ 20-21 తేదీల్లో మయన్మార్‌లో కార్యనిర్వాహక పర్యటన చేపట్టారు.

2. మయన్మార్ సీనియర్ నాయకులతో సమావేశాల సందర్భంగా భారత్ మరియు మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లో భద్రత మరియు స్థిరత్వాన్ని కొనసాగించడంపై చర్చించారు; మయన్మార్‌లోని మైవాడీ ప్రాంతంలో అంతర్జాతీయ నేర ముఠాలు నిర్వహిస్తున్న అక్రమ మానవ రవాణాలో పలువురు భారతీయులు చిక్కుకున్న అంశాన్ని లేవనెత్తారు. అలాగే ద్వైపాక్షిక అభివృద్ధి సహకార ప్రాజెక్టులను సమీక్షించారు.

3. భారత్, మయన్మార్ సరిహద్దు ప్రాంతాల వెంబడి ఉన్న ప్రాంతాలతో సహా ప్రజలు కేంద్రంగా నిర్వహించే సామాజిక-ఆర్థిక అభివృద్ధి ప్రాజెక్టులకు భారత సహకారం కొనసాగుతుందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న కాలాదాన్ మల్టీమోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్టు మరియు త్రైపాక్షిక హైవే వంటి కనెక్టివిటీ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే, మయన్మార్ ప్రజల ప్రయోజనార్థం రఖీన్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మరియు సరిహద్దు ప్రాంత అభివృద్ధి ప్రోగ్రామ్ కింద ప్రాజెక్టులను కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని విదేశాంగ కార్యదర్శి పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 22, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.